**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్యక్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

## వరంగల్

శుక్రవారం 25 అక్టోబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం





## నట్టేట ముంచుతున్న

# చిట్ ఫండ్ కంపెనీలు

2 లో

పేద, మధ్యతరగతి ప్రజలను చిట్ ఫండ్స్ సంస్థలు నిలువునా ముంచుతున్నాయి. చిట్టీలు, డిపాజిట్ల రూపంలో సేకరించిన రూ.వేల కోట్లను రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టి విలువైన భూములు కొనుగోలు చేసి కస్టమర్లకు మొండి చెయ్యి చూపిస్తున్న ఘటనలు ఈమధ్య ఎక్కువయ్యాయి. చిట్టీ కాల పరిమితి అయినా కూడా కస్టమర్లకు డబ్బులు చెల్లించకుండా వేధిస్తున్నాయి. వరంగల్ కేంద్రంగా 300 పైగా చిట్ ఫండ్స్ కంపెనీలు ఏర్పాటై రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించాయి.






## అవినీతి ఉచ్చులో

# పట్టుబడ్డ అధికారులు

పంచాయతీరాజ్ శాఖ అధికారుల వేధింపులు

ఏసీబీ ని సంప్రదించిన కాంట్రాక్టర్

**భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లోని పంచాయతీరాజ్ శాఖలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా ఈఈ దిలీప్ కుమార్, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ ఏటీవో చంద్రశేఖర్ సీనియర్ అసిస్టెంట్ శోభారాణి పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే మల్హార్ మండలంలోని తాడిచెర్ల గ్రామానికి చెందిన సదానందం అనే కాంట్రాక్టర్ తాను పంచాయతీరాజ్ కు సంబంధించి చేసిన పనులకు నాలుగు లక్షల రూపాయలు రావాల్సి ఉండగా ముగ్గురు అధికారులు కలిసి 20000 డిమాండ్ చేశారు. దీంతో సదర్ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో గురువారం సాయంత్రం ఆకస్మిక దాడులు నిర్వహించి వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

# నట్టేట ముంచుతున్న చిట్ ఫండ్ కంపెనీలు

**వరంగల్**

పేద, మధ్యతరగతి ప్రజలను చిట్ ఫండ్స్ సంస్థలు నిలువునా ముంచుతున్నాయి. చిట్టీలు, డిపాజిట్ల రూపంలో సేకరించిన రూ.వేల కోట్లను రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టి విలువైన భూములు కొనుగోలు చేసి కస్టమర్లకు మొండి చెయ్యి చూపిస్తున్న ఘటనలు ఈమధ్య ఎక్కువయ్యాయి. చిట్టీ కాల పరిమితి అయినా కూడా కస్టమర్లకు డబ్బులు చెల్లించకుండా వేధిస్తున్నాయి. వరంగల్ కేంద్రంగా 300 పైగా చిట్ ఫండ్స్ కంపెనీలు ఏర్పాటై రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించాయి. ఇందులో అనేక కార్యాలయాలు రోజూ వచ్చిపోయే, ఆందోళన చేసే బాధితులతోనే కనిపిస్తున్నాయి. చిట్ ఫండ్ సంస్థల నిర్వహకులు పొలిటికల్ అండ ఉన్నోళ్లు కావడంతో బాధితుల గోడు పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. నియంత్రణ, పరిశీలన లేని గత ప్రభుత్వ విధానాలు ఆనాటి ప్రభుత్వ పెద్దల అండతో చిట్ ఫండ్స్ వ్యాపారులు విచ్చలవిడిగా రెచ్చిపోయి కస్టమర్లను చీట్ చేశారు. భవిష్యత్ అవసరాల కోసం కడుపు కట్టుకుని చిట్టీ కట్టిన డబ్బులు సమయం అయిపోయినా రాకపోవడంతో బాధితులు కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా వ్యాపారులు కనికరం చూపడం లేదు. కస్టమర్ల చిట్టి, డిపాజిట్ డబ్బులతో భూములు కొని రియల్ ఎస్టేట్స్ వ్యాపారం సాగిస్తున్నారు. అకౌంట్లలో డబ్బులు లేకున్నా ఉత్తుత్తి చెక్కులిచ్చి గడువుల మీద గడువులు పెట్టి కస్టమర్లను తిప్పుకుంటున్నారు. తిరిగి తిరిగి విసిగిపోయిన వారికి చివరికి డబ్బులకు బదులుగా తమ వెంచర్లలో ప్లాట్లు తీసుకోవాలని, లేదంటే మీ ఇష్టమున్నట్లు చేసుకొమ్మంటూ దబాయిస్తూ వారికి వచ్చే డబ్బుల విలువ లేని భూమిని అంటగడుతున్నారు.

చిట్ ఫండ్ సంస్థలు చేస్తున్న మోసాలు వేధింపుల బారి నుంచి కస్టమర్లను పట్టించుకునే వారే లేకుండా పోయారు. సంస్థలకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం వాటి నిర్వహణ, నియంత్రణపై దృష్టి పెట్టకపోవడంతో ఇష్టారాజ్యంగా నడుస్తోంది. కేవలం బాధితుల ఫిర్యాదులు తీసుకోవడానికే పోలీసులు పరిమితమవుతున్నారు. మహా అయితే కొన్ని చీటింగ్ కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది బాధితులు ఏంచేయాలో తెలియక కుమిలిపోతున్నారు. వరంగల్ సీపీగా తరుణ్ జోషి పని చేసిన సమయంలో చిట్ ఫండ్ మోసాలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తుండడంతో గ్రేటర్ వరంగల్ కేంద్రంగా నడిచే సంస్థలపై విచారణ చేయించారు. ఇందులో శుభనందిని, అచల, అక్షర, భవితశ్రీ, కనకదుర్గ లాంటి దాదాపు 10 కంపెనీల్లో బాధితులు ఎక్కువున్నట్లు గుర్తించారు. వరంగల్ కేంద్రంగా మెజారిటీ చిట్ ఫండ్ సంస్థలు బిజినెస్ చేస్తున్నాయి. జిల్లాల్లో అందుబాటులో ఉండే మేనేజర్లు, ఏజెంట్లతో రూ.వందల కోట్లను చిట్స్, డిపాజిట్ల రూపంలో సేకరించాయి. గడువు ముగిసినోళ్లు డబ్బుల కోసం గ్రేటర్ వరంగల్‌లోని బ్రాంచీల చుట్టూ తిరుగుతున్నారు. రాష్ట్రంలోని 25 జిల్లాల నుంచి వరంగల్‌లోని చిట్ ఫండ్స్ హెడ్ ఆఫీసులకు వస్తున్నారు. మేనేజ్మెంట్‌ను కలిసి తమ డబ్బులు తమకు ఇవ్వాలని అడిగితే డబ్బులు అడ్జస్ట్ చేయలేమని, ఉమ్మడి వరంగల్ చుట్టూ తాము వేసిన వెంచర్లలో ప్లాట్లు తీసుకోవాలని కోరుతున్నారు. ప్లాట్ నిరాకరించిన వారిని రేపు మాపంటూ తిప్పుకుంటూ సతాయిస్తున్నారు. దీంతో బాధితులు చిట్ ఫండ్స్ ముందే ధర్నాలు, నిరసనలకు దిగుతున్నారు. చిట్ ఫండ్ సంస్థలు చిట్టికి గ్యారంటీ చూపాల్సి ఉండగా, సంస్థలు తక్కువ వాల్యూ చూపుతున్నాయి. 'చిట్ ఫండ్ రూల్స్'కు విరుద్ధంగా ఒకే ప్రాపర్టీని ఇతర గ్రూప్‌కు చూపుతున్నారు. ఈ విషయాలన్నీ అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం మూలంగానే వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కస్టమర్లను మోసం చేస్తున్నారు. ఫైనాన్షియల్ లావాదేవీలు, బ్యాంకింగ్ కార్డులు, చెక్కుల స్టేటస్ చూడాల్సిన రిజిస్ట్రేషన్ అధికారులు లైట్ తీసుకుంటున్నారు. చిట్టీ డబ్బులు అడిగినందుకు గతంలో హనుమకొండ చౌరస్తాలో సెల్ ఫోన్ షాప్ నడుపుకునే పిట్టల రాజు దంపతులపై అచల సంస్థ ఏజెంట్ గొడుగు గణేశ్ పెట్రోల్ పోసి నిప్పటించాడు. ఈ ఘటనలో రాజు చనిపోగా, అతడి భార్య సిరి, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. చిట్టీ డబ్బులు చెల్లించకపోవడంతో కనకదుర్గ చిట్ ఫండ్ మేనేజర్ నల్ల భాస్కర్‌ను కస్టమర్లు నిలదీశారు. దీంతో మనస్తాపం చెందిన మేనేజర్ 2024 జనవరిలో హరిత హోటల్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. డబ్బులు అడిగితే రౌడీలతో దాడి చేయిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇటీవల హన్మకొండ నక్కలగుట్టలోని అక్షర చిట్ ఫండ్ ముందు బాధితులు ఆందోళనకు దిగారు. అయినా స్పందించే వారు లేరు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించి చిట్ ఫండ్స్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు

**మంథని :** ఫుట్బాల్ క్రీడ విశ్వ క్రీడ అని, ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని ఈ క్రీడలో పాల్గొనడానికి చాలామంది ఆసక్తి చూపుతానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అతి పురాతనమైన క్రీడా ఫుట్బాల్ అని, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొని పెంపొందించుకొని విజయవకాశాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో విశ్వాసం నింపడానికి, క్రీడల పట్ల దృష్టి మళ్లించడానికి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో గోదావరిఖనిలో నిర్వహించినటువంటి జోనల్ స్థాయి ఎస్.జి.యఫ్ అండర్ 14 ఫట్బాల్ ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన యన్. నిశితల్, 8తరగతి, డి. సహస్రరెడ్డి, 9వ తరగతి, యం.డి ముక్రామ్, 8వ తరగతి, హేమంత్, 9 వ తరగతి లు అసమాన ప్రతిభను కనబరచడమే కాకుండా త్వరలో మహబూబ్ నగర్ లో నిర్వహించబోయే ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవడం చాలా గొప్ప విషయం అని చెప్పారు.

## ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం పొందడం భారతీయులు గర్వించదగ్గ విషయం

**మంథని :** ఐక్యరాజ్య సమితిలో భారత దేశం శాశ్వత సభ్యత్వం పొందడం భారతీయులందరు గర్వించదగ్గ విషయమని బీజేపీ నాయకులు సత్యప్రకాశ్, సబ్బని సంతోష్‌లు అన్నారు. మంథనిలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 65 ఏళ్లు అధికారంలో ఉన్నా ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు.

# ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం రైతులకు అన్యాయం జరగనివ్వను

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు**

**పెద్దపల్లి :** తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం రైతులకు అన్యాయం జరగనివ్వనని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ధాన్యం కోతలు అనే పదానికీ తావు ఇవ్వనని స్పష్టం చేశారు. ప్రస్తుత సీజన్ వడ్లను కొనుగోలు సందర్భంగా ఎక్కడైనా కటింగ్ చేస్తే తాను అక్కడికి వచ్చి వాలుతానని, సన్న రకాల ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుంద న్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్ల కటింగ్ పేరున కట్ చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సన్న రకం వడ్ల విషయంలో ఎలాంటి సందేహాలకు తావివ్వకూడదని, పరిమితం లేకుండా ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మినప్పటికీ అమ్మిన మొత్తానికి వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ నేతలు రైతుల్లో కావాలని అపోహలు సృష్టిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ



చూపాలని, రైతు ప్రభుత్వ పరంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరిగినా తాను ముందుండి రైతుల పక్షాన నిలబడతానని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాష్ట్ర పశుసంవర్ధక శాఖ వారి 21వ అఖిల భారత పశుగణన వాల్ పోస్టర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారుల, పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# మెహెరోలియా సురేందర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**పరకాల, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి.**

గురువారం బంజారాహిల్స్ లోని తాజ్ డక్కన్ హెూటల్ లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు మెహెరోలియా సురేందర్, అల్ ఇండియా సాఫయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సోద రామకృష్ణలను పరకాల నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ కలసి పూల బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ వాల్మీకి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం. విజయ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు సందీప్, పరకాల నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాయిడి జీవన్ రెడ్డి, పరకాల మండల మరియు పట్టణ అధ్యక్షులు గడ్డం శివ కుమార్,పరకాల పట్టణ రొండో వార్డ్ కోఆర్డినేటర్ బొచ్చు జెమిని, ఆత్మకూర్ మండల కోఆర్డినేటర్ ఉడుత రాజేందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల రైస్ మిల్లులో పిడిఎస్ బియ్యం పట్టివేత



**పరకాల, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి.**

గురువారం రోజు పరకాల పట్టణంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు, ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తుండగా జ్యోతి రైస్ మిల్లులో 60 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది. వాటి విలువ రూ. 1,56,000 ఉంటుందని తెలిపారు. మిల్లు యజమాని భూషి రఘు (51) చుట్టుపక్కల గ్రామాల నుండి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తున్నాడని, ఎక్కువ లాభం పొందడానికి బయటి అధిక ధరకు అమ్ముతున్నాడని తెలిసింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తదుపరి చర్యల నిమిత్తం పరకాల పోలీసులకు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ శ్రీధర్ తెలిపారు. ఈ తనికెల్లో టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన






**హన్మకొండ, అక్టోబర్ 24:**

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ హన్మకొండ షోరూంలో "అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన" నిర్వహించారు. ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రదర్శించారు. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి, నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనని ముఖ్య అతిధులు, మెంబెర్స్, ఉన్నత అధికారులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ టీం. ఈ సందర్భంగా స్టోర్ డైరెక్టర్ అజిష్ అహ్మద్ మాట్లాడుతూ అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించబడిన వజ్రాభరణాలు, వివాహ, పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు అన్నారు. ఈ ప్రదర్శన వరంగల్లో 24 అక్టోబర్ నుండి 02 నవంబర్ వరక నిర్వహించనున్నామన్నారు.. 22 కారెట్ల పాత బంగారం మార్పిడి పై 0 శాతం తగ్గింపును పొందండి. అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో భాగంగా ప్రతి 50 వేల విలువైన బంగారు ఆభరణాల కొనుగోలుపై 200 మి.గ్రా. గోల్డ్ కాయిన్, స్టడెడ్, అన్కట్ అండ్ పోల్కి జ్యువెలరీ కొనుగోలుపై 300 మి.గ్రా. గోల్డ్ కాయిన్, డైమండ్ జ్యువెలరీ కొనుగోలుపై 400 మి.గ్రా., గోల్డ్ కాయిన్ ని అదనంగా పొందొచ్చు అన్నారు. విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, నేడు 360కి పైగా షోరూములు, 14 హెూల్సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది. డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానం కలిగి ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ మార్కెటింగ్ మేనేజర్ వంశీ, స్టోర్ మేనేజర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంట క్షేత్ర సందర్శన

**గార్ల, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)**



గార్ల మండలం రాంపురం శివారు పుల్లిగుట్ల తండా లో మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు మిర్చి పంట క్షేత్ర సందర్శన చేపట్టి రైతులకు తెగుళ్ల నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.. రైతులు మిర్చి పంటను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తెగుళ్ల నివారణ మరియు మేలైన యాజమాన్య పద్ధతులు అవాలంభించడం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చునని.. ప్రస్తుతం మిర్చి పంటలో కొమ్మకుళ్ళు తెగులు వ్యాప్తి గుర్తించడం జరిగినదని దీని నివారణకు అజాక్సస్ట్రోబిన్ కు టెబుకొనాజోలు అనే మిశ్రమ మందును 250 మిల్లి లీటర్లు ఎకరానికి లేదా క్లోరోతలోనిల్ మరియు డైఫెనాకొనాజోలు అనే మిశ్రమ మందును 400 మిల్లీ లీటర్లు లేదా అజాక్సిస్ట్రోబిన్ కి డైఫెనాకానాజోలు అనే మిశ్రమ మందును 200 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారీ చేయాలని కొమ్మ కుళ్ళు ను నివారించుకొంటే మొక్క ఏపుగా పెరుగుతుందని అదేవిధంగా పై ముడత కింది ముడతల నివారణకు డైఫెంతయరోన్ అనే మందును వేపనూనె తో కలిపి పిచికారీ చేసుకోవాలని జిగురు పూసిన పసుపు.. తెలుపు... నీలి రంగు అట్టలను తోటలో అమర్చుకోవడం ద్వారా రసం పిల్చే పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చునని తెలపడమైనది.

# రైతు పండించిన పంటకు బోనస్ ఇవ్వాలి

కొత్తగూడ అక్టోబర్ 24(ప్రజాజ్యోతి)




రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రైతు పండించిన పంటకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తానన్న హామీని అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పూణెం ప్రభాకర్ అన్నారు. నేడు కొత్తగూడ ఎమ్మార్వో కు ప్రతినిధి బృందంగా ఒక వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు పండించిన పంటకు ప్రతి క్వింటాలకు 500 బోనస్ ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఇంకా 50 శాతం అమలు కానీ రెండు లక్షల రైతు పంట రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటలను దళారీలు బ్రోకర్స్ ద్వారా కాకుండా ప్రభుత్వ రంగ సంస్థ చే కొనుగోలు చేయాలని దళారీల బారిన పడకుండా కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసా చిన్న, సన్నకారు రైతులకు ఇస్తూ వారిని ప్రోత్సహించే విధంగా కాకుండా నిరుత్సాహపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విధాన ఉందని అన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ అమలు కాక కొత్త రుణాలు అందక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల ఇష్టారాజ్యంగా అధిక వడ్డీలకు ఇస్తూ రైతులను అవస్థల పాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం రోజుకు తీరుగా మాట్లాడుతూ కాలయాపన చేస్తుందని అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అక్టోబర్ 24 నుంచి 31 వరకు మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి గొంది సమ్మయ్య, జిల్లా నాయకులు ఈక బిక్షం, ఐఎఫ్టియు జిల్లా నాయకులు వీరెల్లి మల్లేష్, డివిజన్ నాయకులు కంగాల పాపయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పందించిన తహసిల్దార్ ప్రభుత్వానికి తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు....

# వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్

వరంగల్ సిటీ, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):




స్వాతంత్ర్య దినోత్సవం - 2025 కి ప్రత్యేక అతిథిగా ఉత్తమ సర్పంచ్ లను ఆహ్వానించుట కోసం ప్రతిపాదనలు మార్గదర్శకాలు పంపించుటకై గురువారం న్యూఢిల్లీ నుండి భారత ప్రభుత్వ కార్యదర్శి వి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడమైనది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి కల్పన పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హర్ ఘర్ జల్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, మిషన్ ఇంద్ర ధనుష్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధానమంత్రి పోషణ యోజన, రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు పథకంలో లబ్ధిదారులు లబ్ది పొంది వారి జీవన విధానంతో పాటు ప్రతి గ్రామం ఏవిధంగా అభివృద్ధికి చెరువులో ఉన్నాయో వాటిని గురించి ప్రతి జిల్లా నుండి రెండు గ్రామాలను ఎంపిక చేసి నవంబర్ 30 లోగా నివేదికలు పంపాలని సూచించడమైనది. వీడియో కాన్ఫరెన్స్ అనంతరము జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అభివృద్ధి చెందిన రెండు గ్రామ పంచాయితీ లను ఎంపిక చేసి నిర్ణీత గడువులోపు నివేదికలు సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారి కల్పన ఆదేశించారు.

# ఇసుక క్వారీల లారీలను నిలుపుదల చేయాలి

- దారి మర్లించాలని వినతి పత్రం అందజేత

వాజేడు, ప్రజాజ్యోతి:



ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు గ్రామపంచాయతీ పరిధిలోగల రాంపురం ఇసుక క్వారీ నిర్వహణను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూ ధర్మవరం గ్రామానికి సంబంధం లేనప్పటికీ గ్రామానికి చెందిన పట్టా భూమిలో ఇసుకను డంపింగ్ చేసి నిత్యం ధర్మవరం గ్రామ రైతులు పంట చేన్లకు తిరిగే దారి గుండా లారీలతో ఇసుక రవాణా చేస్తుండడంతో రహదారి గుంతల మయం అవ్వడమే కాకుండా దుమ్ము, దూళితో పంట నష్టం జరుగుతుందని, వాహనాలతో రైతుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రమాదాలకు దారితీస్తుందని, ఈ దారి గుండా ఇసుక లారీలు రాకుండా నిలుపుదల చేసి తగిన చర్యలు తీసుకుని ఇసుక రవాణా లారీలకు దారి మర్లించి ధర్మవరం రైతులకు న్యాయం చేయాలని గ్రామప్రజల పక్షాన

# గోపాలపురం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గా వీరభద్రం




గార్ల, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)

గార్ల మండలం లో సిపిఎం పార్టీ గోపాలపురం పురం గ్రామ శాఖ కార్యదర్శి గా ఇమ్మడి వీరభద్రం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గురువారం మంగపతిరావు భవనంలో జరిగిన 12వ శాఖ మహసభ లో వీరభద్రం ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తానని చెప్పారు.ఈ ఎన్నికలో జిల్లా, మండల నాయకులు కె.శ్రీనివాస్, కె.ఈశ్వర్ లింగం, ఐ.గోవింద్,ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

మహాముత్తారం,అక్టోబర్ 24. ప్రజాజ్యోతి

మండల కేంద్రానికి చెందిన పుట్టల అనసూర్య రామయ్యల కుమారుడు పుట్టల విష్ణువర్ధన్ మహాదేవపూర్ లోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీ చదువుతున్నారు. కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీలో నిర్వహించిన కబడ్డీ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచినందుకు విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 29 నుండి నవంబర్ 3 వ తారీకు వరకు జరిగే పోటీలో చెన్నైలోని ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో జరిగే పోటీలో పాల్గొన్నట్లు శిక్షకుడు పక్కల రాజబాబు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



వెంకటాపురం అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం.వెంకట్రావు ఆదేశాల మేరకు గురువారం వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఆలుబాక గ్రామానికి చెందిన చిన్న బలుసుకు 60 వేల రూపాయలు నేలారిపేట గ్రామానికి చెందిన గుండమల్ల. జయరాజుకు13వేల రూపాయల చెక్కలను అందించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చిడెం.మోహన్ రావు,యువ నాయకులు బాలసాని.వేణుగోపాల్,శ్రీరాములు.రమేష్,పిల్లారిశెట్టి.మురళి,గాందెర్ల. నాగేశ్వరరావు,గుండమల్ల. కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సోషల్ మీడియా సమావేశానికి హాజరైన కోఆర్డినేటర్లు

**– హాజరైన మండల కో ఆర్డినేటర్లు**




**ఆత్మకూరు, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ సోషల్ మీడియా సమావేశానికి కోఆర్డినేటర్లు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా తో ప్రతి పక్షాల వ్యతిరేక ప్రచారాలను తిప్పికొట్టాలని సోషల్ మీడియా మరియు టిజీటిఎస్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ గాంధీ భవన్ లోని ప్రకాష్ హాల్ లో ప్రదేశ్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఏఐసీసీ సోషల్ మీడియా చైర్ పర్సన్ సుప్రియ శ్రీనేట్, ఏఐసీసీ కోఆర్డినేటర్ రుచిత, ఏఐసీసీ సోషల్ మీడియా కన్వినర్ రూతు వీర్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షి, ప్రోఫిసర్ నాగేశ్వర్ రావు, స్టేట్ మీడియా ఇంచార్జి పట్టెం నవీన్ పాల్గొన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గం నుంచి వివిధ మండలాల మరియు డివిజన్ కోఆర్డినేటర్, నియోజకవర్గ కోఆర్డినేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం కోఆర్డినేటర్ రాయిడి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. పథకాల పట్ల అవగాహన పెంచుకుని ప్రచారం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని సూచించారు. ఇంకా దూకుడుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాన మీడియా ఫ్లాట్‌ఫాంను బాగా వాడుకుని ప్రతి పక్షాల విమర్శలను తిప్పికొట్టాలని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ సోషల్ మీడియా అన్ని రకాల ఫ్లాట్? ఫామ్‌లను ఉపయోగించుకుని కాంగ్రెస్ ప్రభుత్వ అనుకూల ప్రచారం చేస్తూ ప్రతిపక్ష పార్టీల వ్యతిరేక ప్రచారాలు తిప్పికొట్టాలని వివరించారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, రాబోయే ప్రతి ఒక్క ఎన్నికకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల మరియు పట్టణ కోఆర్డినేటర్ గడ్డం శివ కుమార్, ఆత్మకూర్ మండల కోఆర్డినేటర్ ఉడుత రాజేందర్, గీసుగొండ మండలం కోఆర్డినేటర్ పవన్, పరకాల పట్టణ రెండవ వార్డ్ కో ఆర్డినేటర్ బొచ్చు జెమిని, 15 డివిజన్ కో ఆర్డినేటర్ శరత్ చంద్ర, 16వ డివిజన్ కోఆర్డినేటర్ ఉదయ్, 17వ డివిజన్ కోఆర్డినేటర్ రంజిత్ మరియు గ్రామ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు రక్షణ చట్టం మండల కార్యదర్శిగా

**–ధోని మహేందర్ నియామకం**

**పర్వతగిరి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)**



సమాచార హక్కు రక్షణ చట్టం 2005 పర్వతగిరి మండలం కార్యదర్శి గా పర్వతగిరి మండలం, ఏనుగల్లు గ్రామానికి చెందిన ధోని మహేందర్ కార్యదర్శి గా నియమించినట్లు సమాచార హక్కు రక్షణ చట్టం వర్ధన్నపేట కన్వీనర్ ఎద్దు రాహుల్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ధోని మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన ఈ రాష్ట్ర కమిటీకి,జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలుపుతూ తన పై వున్నా బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని సమాచార హక్కు రక్షణ చట్టాన్ని ప్రజల్లోకి విస్తీరంగా అవగాహన కల్పించడానికి సహాయపడతానని తెలిపారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డివిజన్ వ్యవసాయ అధికారి

**ఇనుగుర్తి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**



మండలంలోని ఎరువుల దుకాణాలను డివిజన్ వ్యవసాయ అధికారి ఆజ్మీర శ్రీనివాస్ రావు గురువారం తనిఖీలను నిర్వహించారు.ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిష్టర్,ఇన్వాయిస్ లను పరిశీలించారు.ఈ పాస్ తో పాటు ప్రతి ఎరువుల డీలర్లు విధిగా స్టాక్ రిజిష్టర్,గోడౌన్ బ్యాలెన్స్,ఈ పాస్ మిషన్ బ్యాలెన్స్ సమానంగా ఉండాలని సూచించారు.ప్రతి ఎరువుల డీలర్ తమ షాపులో ఉన్నటువంటి అన్ని రకాల కంపెనీల ప్రిన్సిపల్ సర్టిఫికెట్,ఓ ఫామ్స్,ఎరువు,పురుగుమందుల లైసెన్స్ లో పొందుపర్చాలని తెలిపారు.ఎవరైన డీలర్లు నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం చిన్న నాగారం గ్రామంలోని రైతుల యొక్క పంట పొలాలను పరిశీలించారు.తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్,వ్యవసాయ విస్తరణ అధికారి వి.భాస్కర్ పాటు రైతులు పాల్గొన్నారు

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం





**– సి.ఐ కుమార్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.**

**వెంకటాపురం అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం పోలీస్ అమర వీరుల సంస్కరణ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుండి 24 వరకు జరుపుకుంటారు.విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత.నేర పరిశోధన,ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివి,కళ్ళ ముందు నిత్యం ఏ కష్టం కలిగిన ముందుగా గుర్తొచ్చేది పోలీస్.కాఖీ డ్రెస్ ఖరుకుదనం వెనకాల ఉన్నది మనిషే కాబట్టి వారికి మర్యాద,గౌరవం,విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది.ఉద్యోగ నిర్వహణలో ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ కోసం కాపలా ఉంటారు.ఎండ,వాన,పగలు,రాత్రి అనే తేడా లేకుండా నిత్యం ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల సంరక్షణ కోసం వారి జీవితాలను అంకితం చేస్తారు.పోలీస్ అమర వీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం వెంకటాపురం పోలీసులు పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన మార్గం వెంట భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి.కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు.వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో డాక్టర్ ఎం.ఏ కరీం పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి పెద్ద ఎత్తున యువకులు, పట్టణ పుర ప్రముఖులు రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి సి.ఐ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.చేయూత సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం.సాయి ప్రకాష్ బృందం పోలీసుల మెగా వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం,వాజేడు,పేరూరు ఎస్సైలు,పోలీస్ సిబ్బంది,బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు ఎన్.శ్రీకాంత్,డాక్టర్లు,వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు పంపిణీ

**భీమదేవరపల్లి అక్టోబర్ 24 ప్రజా జ్యోతి...**

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. గురువారం మండలంలో హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు భీమదేవరపల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ వంగర లో చదువుతున్న110 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను , పెన్నులను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ రిటైర్డ్ టీచర్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ట్రస్టు సభ్యులు గంగిశెట్టి దయాకర్ జ్ఞాపకార్థము ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో డీఈవో ఆకస్మిక తనిఖీ

వర్ధన్నపేట అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి ):

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పరిసరాలతో పాటు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు 17 మందికి గాను 10, మంది మాత్రమే పాఠశాలకు హాజరు కావడంతో పరిస్థితులను విచారించారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణ లోపభూయిష్టంగా వ్యవహరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ముందస్తుగానే రేపటి సెలవు కోసం ఈ రోజే వారి ఇష్టానుసారంగా పాఠశాలలో సమర్పించి బాధ్యతల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాలలో గుర్తు తెలియని పోకిరిలు మద్యం సేవించి మద్యం బాటిల్లను పాఠశాల ఆవరణంలో పగలగొడుతున్నారు. పాఠశాల పరిశుభ్రత లోపించి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయమై వరంగల్ జిల్లా కలెక్టర్ కి సమాచారం తెలియడంతో వారి ఆదేశానుసారం డీఈవో తనిఖీ చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణం పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ... పాఠశాలలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పరిశుభ్రత పనులు చేపట్టకపోవడం, విద్యార్థులు ఉపయోగించే మూత్రశాలలు ఉపయోగంలో లేకపోవడం, ముందస్తుగానే సెలవు కోసం లీవ్ లెటర్



రాసిపెట్టి పోవడం, ఇలాంటి సందర్భాలపై దృష్టి సారించడం జరిగిందన్నారు. నిర్లక్ష్యం వ్యవహరించిన వారిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునే విధంగా చూస్తామని వివరించారు. పాఠశాల ఆవరణంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి పెట్టి, పాఠశాల పరిశుభ్రతను కాపాడాలని వర్ధన్నపేట ఎస్సై రాజుకు వివరించారు. దీంతో తమ వంతు సహకారం అందిస్తూ పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న సాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని చెప్పారు. వారి వెంట జిల్లా అకడమిక్ మానిటరింగ్ యు సుజన్ ఎంఈఓ శ్రీధర్ పాధ్యాయులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు....

# ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

హనుమకొండ జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య చేతుల మీదుగా జేబీ కల్చరల్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరించారు. జె బీ కల్చరల్ సొసైటీ 25 వసంతాలు పురస్కరించుకొని ఓరుగల్లు జానపద స్వరాలు ఆటపాటల జాతర 2024 ను ఈ నెల 27 వ తేదీన నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కి సంబంధించిన పోస్టర్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కళలకు ఓరుగల్లు లో జేబి కల్చరల్ సంస్థ జడల శివ 25 సంవత్సరాలుగా అనేకమంది కళాకారులను ప్రోత్సహించారని, వరంగల్ వేదిక నుండి ఎదిగిన కళాకారులు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు అనేకం చేయాలని ప్రోత్సహించారు. కళాకారులను ఆ వేదిక మీద సత్కరించడం కోసం ఈ యొక్క కార్యక్రమాన్ని ఈ నెల 27 ఆదివారం నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణం ఆడిటోరియంలో కళాకారులకు కీర్తి పురస్కారాలు 2024 అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అతిరథ గొప్ప కళాకారులు అతిథులుగా విచ్చేస్తున్నారు. వరంగల్ నగరం లో ఉన్నటువంటి కళాకారులు కళా రంగాన్ని



ప్రోత్సహించే వారు కళాభిమానులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జేబీ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పులి గణేష్ జనగాం రాము, మధుసూదన్, భుజంగారావు, ఆలేటి శ్యాంసుందర్, తోట రవీందర్, పోలేపాక యాదగిరి, చిర్ర రాజేష్ కన్నా, గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే గండ్ర

మొగుళ్ళపల్లి అక్టోబర్ 24 ప్రజాజ్యోతి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇప్పలపల్లి, మేదరమట్ల గ్రామాల్లో ఎమ్మెల్యే జీఎస్ఆర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇప్పలపల్లి గ్రామం నుండి పోతుగల్ మీదుగా కోర్కిశాల వరకు రూ 3.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మేదరమట్ల గ్రామం నుండి అంకుషాపురం వరకు రూ. 1.62 లక్షల వ్యయంతో



నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగూరి రాంనర్సింహారెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా నాయకులు పోలినేని లింగారావు, అప్పం కిషన్,తక్కళ్లపల్లి రాజు, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, టౌన్ అధ్యక్షులు కేతరాజు రమేష్ మండల నాయకులు బద్దం మోహన్ రెడ్డి, దాసబోయిన మొగిలి,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయండి

- గోవిందు రవి కుమార్



దామెర, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):

మాదిగల ధర్మ యుద్ధ మహా సభను విజయవంతం చేయాలని దామెర మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి గోవిందు రవి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం దామెర మండలం సింగరాజుపల్లి గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాకతీయ యూనివర్సిటీ లో ఈనెల 26న జరగబోయే మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని అమలు చేయకపోతే మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ మీద మోసం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయడంలో విఫలమయ్యారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరాజు పల్లె గ్రామం లో నూతన కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వడ్డేపల్లి శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షుడు ఇనుగాల రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ పరమర శ్రీధర్ మాదిగ, దామర మండల సీనియర్ నాయకులు సురేష్ మాదిగ, రాజు మాదిగ, రాజేష్ మాదిగ, విక్కీ మాదిగ, కృష్ణ మాదిగ లతో పాటు ఇతర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

# జనగామ జిల్లా మాష్టి కుల నూతన కమిటీ అధ్యక్షుడు ఎంపిక



జనగామ జిల్లా అక్టోబర్ 24(ప్రజాజ్యోతి )

జనగామ పట్టణంలో రమాదేవి ఫంక్షన్ హాల్ లో నూతన కమిటీ ఎంచుకోవడం జరిగింది ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులు గా బత్తిని యాదయ్య అలాగే ఉపాధ్యక్షులు గా నాగిల్ల అంజి మరియు కార్యదర్శిగా నాగిల్ల కృష్ణ, కోశాధికారిగా బత్తిని నాగరాజును ఎన్నుకోవడం జరిగింది ఇందుకు జనగామ జిల్లాలో ఉన్నటువంటి కుల బాంధవులందరూ పాల్గొని వారిసహకారంతో వారుఅందరూ కలిసి ఈ యొక్క సమావేశంలో పాల్గొని జనగామ జిల్లా మాష్టి కుల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కాబట్టి ముందు జరగబోయే అటువంటి ఎస్సీ వర్గీకరణలో ఈ యొక్క గవర్నమెంట్ మాకు సంబంధించినటువంటి అలాగే మాకు రావాల్సినటువంటి నిధులను వర్గీకరణ చేర్చి మా కులము ఉందని గుర్తించి మాకు గవర్నమెంట్ ద్వారా వచ్చే స్కీములు ఏమున్నానో మాదిగలకు మాలలు కాకుండా మాకు కూడా వచ్చు లాగున గవర్నమెంట్ చొరువ తీర్చుకోగలరని మనవితో జనగామ జిల్లా మాష్టి కుల సంఘం ..కోరుతున్నది ఇందులో రాష్ట్ర నాయకులు నాగిల్ల కిష్టయ్య ,మరియు నాగిల్ల పెంటయ్య కూడా పాల్గొని ఈ యొక్క సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# శాంతికి భంగం కలిగిస్తే చట్ట రిత్యా చర్యలు

**- తహసీల్దార్ ముందు ఒకరి బైండోవర్**






**దామెర, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):**

శాంతికి భంగం కలిగిస్తే చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని దామెర పోలీసులు హెచ్చరించారు. ఇటీవల ముస్త్యాలపల్లి గ్రామంలో జరుగుతున్న గొడవల దృష్ట్యా పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, దామెర ఎస్సై కొంక అశోక్ గ్రామస్తులతో మాట్లాడారు. ముస్త్యాలపల్లి గ్రామంలో గ్రామస్తులతో మాట్లాడి, ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినచొ వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని గ్రామస్తులకు తెలిపారు. దసరా పండుగ రోజు జరిగిన ఘటనలో చిలువేరు రాజేందర్ పై కేసు నమోదు చేసి అతడిని గురువారం రోజున దామెర తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు.

# రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్న మండల యువత






**పర్వతగిరి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మామునూరు డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల యందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి అల్లూరి యూత్, ప్రతాప్ యూత్, మండలంలోని యువత రక్తదాన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తం దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, మామునూర్ ఎసిపి తిరుపతి, మామునూర్ సిఐ రాజగోపాల్, పర్వతగిరి ఎస్సై ప్రవీణ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

**వర్ధన్నపేట అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ):**

వర్ధన్నపేట నియోజకవర్గం అయినవోలు మండలం నందనం రైతు వేదిక కేంద్రంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట, వర్ధన్నపేట, ఇల్లంద, కడారి గూడెం గ్రామంలో కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల వసతులు కల్పించామని, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. గురువారం రోజున వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ లో ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలకు రూ 500 ల బోనస్ ను ప్రకటించడం జరిగిందన్నారు. కనీస మద్దతు ధర పొందాలంటే రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలి అన్నారు.ఏ గ్రేడ్కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేక్యాబ్ ఛైర్మన్ మర్నేనీ రవీందర్ రావు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరకుడు వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ తో పాటు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఐకెపి సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు...



# ఆదివాసీల ఆత్మ గౌరవ ప్రతీక పోరాట యోధుడు కొమురం భీమ్








**ఏటూరు నాగారం,అక్టోబర్ 24,(ప్రజా జ్యోతి)**

ఏటూరు నాగారం మండల కేంద్రంలో వై జంక్షన్ వద్ద కొమురం భీమ్ విగ్రహాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కొమురం భీం అన్నారు. కొమురం భీం లేక పోతే మన ఉనికి ఉండేది కాదన్నారు. కొమురం భీం పోరాటంతోనే హక్కులుసాధించబడ్డాయన్నారు. ఆయన పోరాట స్పూర్తితోనే సాగిన ఉద్యమం వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్ అని అడవిని జీవనోపాధిగా చేసుకొన్న కొమరం భీమ్ నిజాంలను ఎదురించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశాడన్నారు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని.. జల్ జంగల్ జమీన్(భూమి,అడవి,నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని కొనియాడారు. ఐటీడీఏ ను బలోపేతం చేస్తామని త్వరలోనే పాలక మండలి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు, ఆదివాసీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**- సన్న వడ్లకు ఎం ఎస్ పి తో పాటు 500 బోనస్ ఇవ్వనున్న మన ప్రజా ప్రభుత్వం**

**- రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**



పర్వతగిరి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)

రైతులు క్షేమంగా ఉండాలి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రకటించిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజు తెలిపారు. పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామ ఐకెపి వసుంధర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని





వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం 25వేల కోట్ల నిధులను సమాకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డ రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోందని అన్నారు, అలాగే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, గురుకులాలకు సన్న బియ్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలలలోనే 18వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు, మరో 3,4 నెలలలో మరో 12వేల కోట్ల రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీలు మాట్లాడాలని సూచించారు. 43లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమనీ అన్నారు. అర్హులైన రైతులందరికి రుణ జరుగుతుందని, ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐకేపీలు, పాక్స్ అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. హలో రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేంద్రరావు, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దం జనార్ధన్, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల గ్రామస్థాయి నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు





పర్వతగిరి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం తురకల సోమవారం శివారు సాయిబాబా గుడి వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. రోళ్ళకల్లు, చెరువు ముందు తండాకు చెందిన కొంతమంది వ్యక్తులు తమ ట్రాక్టర్లలో సంగం మండలం వైపు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు కేసు నమోదు చేసి మని ఎస్ ఐ ప్రవీణ్ తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి పత్రం ఎస్ ఎఫ్ ఐ



పాలకుర్తి అక్టోబర్ 24( ప్రజా జ్యోతి )

మండల కేంద్రంలో జూనియర్ కళాశాల లేక విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి చదివి చదువును మానేస్తు కూలి పనులకు వెళ్తున్నారని ఎస్ఎఫ్ఐ విద్యార్థులు జిల్లా ఉపా ధ్యక్షురాలు దాస గాని సుమా, జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగినది. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు దాసగాని సుమ మాట్లాడుతూ మండలం లో పేద,మధ్య తరగతి విద్యార్థులు పదవ తరగతి పూర్తై పై చదువులు చదవడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేక ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులు చెల్లించలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, చదువు మానేస్తున్నారని గ్రామాలలో కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు పై చదువులు చదవడానికి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. మండలం లో ఉన్న మారు మూల గ్రామాలకి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శు యాకన్నా రాథోడ్, జిల్లా నాయకులు ఆర్య తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో మద్యం మత్తులో యువకుడి వీరంగం

**-అర్ధ నగ్నంగా బస్టాండ్ లో హల్ చల్**

**మొగుళ్లపల్లి అక్టోబర్ 24 ప్రజాజ్యోతి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బుధవారం రాత్రి సుమారు 10:30 గంటలకు ఒక యువకుడు మద్యం మత్తులో అర్ధనగ్నంగా హల్ చల్ చేస్తూ..వీరంగం సృష్టించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన ఒక యువకుడు బుధవారం ఉదయం నుంచే మద్యాన్ని విపరీతంగా సేవిస్తూ..మద్యం మత్తులో. బుధవారం రాత్రి ఎవరు కనబడితే వారిని నానా బూతులు తిడుతూ..చంపేస్తానని బెదిరింపులకు గురిచేస్తుండడంతో అటువైపుగా వెళ్లేవారు వేరే దారి గుండా ఇండ్లలోకి చేరినట్లు గ్రామంలో చర్చించుకోవడం గమనార్హం. అసలు ఆ యువకుడు మద్యంతో పాటు గంజాయి కూడా తీసుకుంటేనే ఇలా ప్రవర్తించాడా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు గ్రామ ప్రజలు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం.

-




**సి.ఐ భూక్య రాజేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**డోర్నకల్ అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం పోలీస్ అమర వీరుల సంస్కరణ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 వారం రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు అందులో భాగంగా డోర్నకల్ ఇన్స్పెక్టర్ భూక్య రాజేష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ప్రాంగణం నుండి పోలీస్ సిబ్బందితో కలిసి బైక్ ర్యాలీతో యువకులు ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా నిర్వహించారు .విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత వారు చెప్పారు .నేర పరిశోధన,ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివి,కళ్ళ ముందు నిత్యం ఏ కష్టం కలిగిన ముందుగా గుర్తొచ్చేది పోలీస్.ఖాకీ డ్రెస్ ఖరుకుదనం వెనకాల ఉన్నది మనిషే కాబట్టి వారికి మర్యాద,గౌరవం,విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది.ఉద్యోగ నిర్వహణలో ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ కోసం కాపలా ఉంటారు.ఎండ,వాన,పగలు,రాత్రి అనే తేడా లేకుండా నిత్యం ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల సంరక్షణ కోసం వారి జీవితాలను అంకితం చేస్తారని వారు పేర్కొన్నారు

# నకిలీ పాసుబుక్కుల ముఠాను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు

**– కలెక్టర్,డిఎఫ్ఓ,పిఓ సంతకాలు ఫోర్జరీ చేశారు**

**– ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పోడు రైతులకు అటవీ హక్కుల పత్రం పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చింది.కొంతమంది దొంగల ముఠా తయారై నకిలీ హక్కు పత్రాలు,పాస్ పుస్తకాలు తయారు చేసి లక్షల్లో డబ్బులు సొమ్ము చేసుకున్నారు. కాగా ఈ విషయం జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేకంగా విచారణ చేపట్టింది.దీనిలో భాగంగా ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ గురువారం పాస్ పుస్తకాలు తయారు చేసిన దొంగల ముఠాను పట్టుకొని విలేకరుల సమావేశంలో ప్రవేశపెట్టారు.అనంతరం డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ.. పోడు భూముల నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసిన ముఠాను పట్టుకున్నామని అన్నారునర్సంపేట అడ్డాగా ఏర్పాటు చేసుకొని ములుగు జిల్లా కేంద్రానికి చెందినవారు కొంతమంది అలాగే నర్సంపేటలో ఒక షాపులో వీరందరూ ముఠాగా తయారై నకిలీ పాస్ పుస్తకాలను తయారుచేసి ములుగు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ, డిఎఫ్ఓ సంతకాలను ఫోర్జరీ చేసి ఆ పుస్తకాలను రైతులకు ఇచ్చినట్లు తెలుస్తోంది.అవే నకిలీ పాస్ పుస్తకాలను ఫారెస్ట్ అధికారులు సాధీనం చేసుకొని నకిలీ పాస్ పుస్తకాల తయారి ముఠాను ములుగు పోలీస్ వారికి అప్పజెప్పనున్నట్లు తెలిపారు.వారిని పోలీస్ విచారణ చేపట్టి రిమాండ్ కు పంపే విధంగా పోలీసు వారు చేస్తారని అన్నారు. నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసిన దొంగల ముఠాల పేర్లు భద్రు,తాటిపాముల రాజు, భూక్య వెంకన్న,బానోత్ హరికృష్ణ అనే నలుగురు నిందితుల అరెస్టు చేయగా మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని పేర్కొన్నారు.పరారీలో మరికొంతమంది నిందితులు ఉన్నట్లు తెలుస్తోంది. నిందితుల నుండి ఫారెస్ట్ అధికారులు ఒక లాప్ టాప్ స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ డోలి శంకర్,బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 24, ప్రజా జ్యోతి.**




అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉండకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో డీఈవో వాసంతి, జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత, డిఆర్డివో నాగ పద్మజ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గీసుగొండలో టాస్క్ ఫోర్స్ దాడులు

**–95 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 24, ప్రజా జ్యోతి.**

అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు గీసుగొండ పోలీసులతో కలిసి టాస్క్ఫోర్స్ బృందం గీసగొండ పరిధిలోకి వచ్చే విశ్వనాధపురం (కొమ్మాల) వద్ద ఉన్న మారుతీ మిల్టెక్ రైస్ పరిశ్రమ ఫారానికి చేరుకొని మొత్తం 95 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ .2,47,000/- ఉంటుందని తెలిపారు. విచారణలో మారుతీ మిల్టెక్ రైస్ పరిశ్రమ ఫారమ్ యజమాని జిలూరి వేణు (55) కొమ్మాల చుట్టుపక్కల గ్రామాల నుండి పిడిఎస్ రైస్ కొనుగోలు చేసినట్లు వెలుగులోకి వచ్చింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తదుపరి చర్యల నిమిత్తం గీసుగొండ పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ సీఐ రాజు, ఆర్ ఎస్ఐ భాను ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఛాతి ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కలెక్టర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 24, ప్రజా జ్యోతి.



హనుమకొండ కేయూ క్రాస్ రోడ్డు సమీపంలోని ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల అసుపత్రిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి విభాగంతో పాటు మేల్, ఫిమేల్ వార్డులు, ఆర్ఐసీయూ, బ్రాంకోస్కోపీ రూమ్, సెమినార్ హాల్ ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించి అందిస్తున్న వైద్య సేవలు, కావాల్సిన సదుపాయాలను గురించి ఎమ్మెల్యే, కలెక్టర్ ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనానికి పునరుద్ధరణ చర్యలు, ఇతర మరమ్మతు పనులు చేయించాలని, పలు సదుపాయాలు కల్పించాలని వైద్యులు సిబ్బంది కోరగా ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు పంపించాలని ఎమ్మెల్యే, కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని లలితాదేవి, రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- రబి సాగుకు సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలి
-ప్రభుత్వ భూములను గుర్తించాలి
-తండాలకు లింకు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
-నియోజకవర్గ సయి అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి అక్టోబర్24( ప్రజా జ్యోతి)

నియోజకవర్గం లోని అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఇరిగేషన్, రెవిన్యూ, ఐటీడీఏ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ, గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా సబ్ సెంటర్ల భవన నిర్మాణాలు, లింకు రోడ్ల నిర్మాణాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల, మండలాల అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో రాజీ పడేదే లేదని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా పనులన్నింటిని వెంటనే పూర్తి చేయాలని, పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నియోజక వర్గంలో అభివృద్ధి పెండింగ్ పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను పనులు చేసే విధంగా ఒత్తిడి తీసుకు రావాలన్నారు. రైతులు రబీలో సాగు చేసే పంటలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని, సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని, సాగునీరు అందక గత ఏడాది పంటలు ఎండిపోయాయని, వాటిని అధిగమించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, 4 ఎల్ కెనాల్ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. రైతులు నీటిని వృధా చేయకుండా జాగ్రత్త తీసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని, భూములు కోల్పోవుచున్న రైతులకు సకాలంలో పరిహారం అందే విధంగా చూడాలన్నారు. కాలువల మరమ్మత్తుపై ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. నియోజక వర్గంలోని ప్రభుత్వ భూములను గుర్తించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారి వివరాలను సేకరించాలని అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములను కాపాడే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని, తండాలకు లింకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, నియోజకవర్గానికి 16 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. రోడ్డు సౌకర్యం లేని తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా ప్రతిపాదనలను తయారు చేయాలని ఐటిడిఏ అధికారులను సూచించారు.... నియోజకవర్గ అభివృద్ధిని తీర్చి దిద్దాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈ ఈ లు రమేష్ బాబు, ప్రవీణ్, డి ఈ లు శ్రీకాంత్ శర్మ, సునీల్, పూర్ణచందర్, పంచాయతీరాజ్ శాఖ డీఈ రామలింగాచారి, తహసిల్దార్ శ్రీనివాస్, ఐటీడీఏ ఏఈ పుల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు వివిధ శాఖల ఏఈలు పాల్గొన్నారు.

# అమ్మవారిపేటలో 18 క్వింటాళ్లు పి డి ఎస్ బియ్యం పట్టివేత



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 24, ప్రజా జ్యోతి.

అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్ బృందం ఎసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు మడికొండ పోలీసులతో కలిసి మడికొండ పరిధిలోని అమ్మవారిపేటలోని శ్రీ మహాలక్ష్మి పౌల్ట్రీ ఫారానికి చేరుకుని మొత్తం 18 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఆ కోళ్ల ఫారం యజమాని వెలిశాల రాజేష్ మడికొండ పరిసర గ్రామాల నుంచి పీడీఎస్ రైస్ కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల నిమిత్తం మడికొండ పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీలలో సీఐ బాబులాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసి యువకుని అతి దారుణంగా హత్య చేసిన గిరిజనేతరులు



గుమ్మడి మహేష్ ను కిరాతకంగా చంపిన హంతకులు

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేట గ్రామంలో గుమ్మడి మహేష్ (32)సం,,లు గారు ది.19.10.2024 న ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో పక్కింటి గిరిజనేతర కుటుంబం అయిన గంధసిరి .మంజుల, గంధసిరి కృష్ణ (గౌడ) మరియు మరికోందరు ఇంటిపై కి వచ్చి ఒంటరి నిద్రిస్తున్న గుమ్మడి మహేష్ ను అతి కిరాతకంగా చంపటం జరిగింది.దోషులను కఠినంగా కఠినంగా శిక్షించాలని ఆదివాసులు గత నాలుగు రోజులుగా నిరసన. పోలీసులు గుమ్మడి మహెష్ మరణానికి ముఖ్య కారకులను తెప్పించే ప్రయత్నం చేస్తున్న చేస్తున్నారని ఆగ్రహం తో మహబూబాబాద్ జిల్లా ఎస్పి ముందు నిరసన వ్యక్తం చేయస్తు, మహేష్ ను చంపిన ప్రధాన సుత్రాదారులను కఠినంగా శిక్షించాలని ఆదివాసులు వహానాని అడ్డుకున్న ఆదివాసులు మరియు సీతంపేట గ్రామస్తులు. దిని పై యావత్ ఆదివాసి సమాజం స్పందించాలని ఆదివాసి మంత్రివార్యులు అయిన ధనసరి సీతక్క స్పందించాలని మనవి

ఇట్లు
శ్రీమతి గుండెబోయిన నాగమణి